కొత్తరచయితలు

ప్రేమ ఎంత మధురం

అవి నా జీవితంలో మరపురాని తియ్యటి మధుర స్మృతులను నిలిపిన నా డిగ్రీ ఫైనల్ తిరుపతిలో చదువుతున్న రోజులు. మా వూరు తిరుపతికి ఓ పదికిలోమీటర్ల దూరంలో వున్న గొల్లపల్లి. కాలేజి ఆ రోజే ప్రారంభం కావడంవల్ల క్లాసులు కాస్త ఆలస్యంగా ప్రారంభం అవుతున్నాయి. నేను క్యాంటీన్లో టీ తాగుతూండగా కొందరు మా ఫ్రెండ్స్ మాట్లాడుకుంటున్నారు. ఎవరో ఓ కొత్త ఫిగర్ మా క్లాసుకు ఈ రోజే చేరిందని, ఇంకా ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

టీ తాగిన తర్వాత నేను మా క్లాసుకు వెళ్ళాను. నేను ఆ కాలేజిలో గత రెండు సంవత్సరాల నుండి చదువుతున్నాను. కాని ఇంత వరకు అల్లాంటి అందమయిన ఫిగర్‌ను నేను చూడలేదు. ఆ అమ్మాయి మిగిలిన అమ్మాయిలతో కలసిపోయి మధ్యలో కూర్చుని వున్నా, తను మాత్రం ఓ అప్సరసలా వెలిగిపోతూంది.

క్లాసులో మాస్టారు ఏదో చెప్పుకుంటూ పోతున్నారు. కాని నా చూపులు మాత్రం ఆ అప్సరసపై నిలిచిపోయాయి. చామంతి పసుపు లాంటి శరీర ఛాయ, తను తల అలా, ఇలా తిప్పుతుంటే తన జడతో పోటీ పడుతూ ఊగుతున్న మల్లెపూలు, తను నవ్వుతుంటే తన బుగ్గలలో డింపుల్స్ పడడం ఇంకా తన అందాన్ని పదిరెట్లు చేస్తున్నాయి. ఆ రోజు మా క్లాసులో అబ్బాయి లందరూ ఆ అమ్మాయి గురించే చర్చించుకుంటున్నారు. ఆ రోజు మొదటి రోజు కావడం వలన క్లాసులు త్వరగా వదిలేసారు.

తను అమ్మాయిలతో కలిసి నడుస్తుంటే ఓ యువరాణి తన చెలికత్తెలతో కలిసి అలా విహరించడానికి వెళుతున్నట్టు అనిపిస్తూంది. ఇక తను ధరించిన బట్టల గురించి వర్ణించ అవసరం లేదు. తను ఏ బట్టలు ధరించినా తను ధరించడం వల్ల ఆ బట్టలకే అందం వచ్చినట్లు అనిపిస్తుంది.

అలా ఆ అప్సరసను ఊహించు

కుంటూ బస్సు స్టేండు కెళ్ళగా అప్పుడే కదిలిపోతున్న మా ఊరి బస్సును చూసి పరుగెత్తు కెళ్ళి ఎక్కాము. బస్సు ఎక్కగానే వా కండ్ల ముందు అప్పరస ప్రత్యక్షం అయివుంది, బస్సు వేగంగా దూసుకుపోతూంది. ఆ అమ్మాయి ఏ ఊరికి వెళుతుందో అన్న ఆలోచనలో వుండగానే మా వూరు క్రాసు రోడ్డు వచ్చేసింది. నేను బస్సు దిగేశాను. తనూ అక్కడే బస్సు దిగేసింది. తనూ అలా నాతోపాటే బస్సు దిగడంతో ఆశ్చర్యపోతూ తన వైపు చూస్తున్నాను. తను నన్ను దాటి వెళ్ళిపోతూంది. అలా ఓ వంద మీటర్లు పొలాలలో నడిచాక మా ఊరు వస్తుంది. అలా తను ముందు నేను వెనుక మా ఊరు చేరుకున్నాం. తను మా ముందు వీధిలోకి వెళ్ళిపోయింది. నేను మా ఇంటికి చేరావేగాని నాకు తెలియకుండా ఈ అందాల బొమ్మ మావూరిలో ఎప్పుడు పుట్టి పెరిగిందా, అని ఆలోచిస్తూ వెంటనే కొందరు రహస్య గూఢచారుల ద్వారా ఇలా తెలుసుకున్నాను: తను కావలిలో డిగ్రీ రెండు సంవత్సరాలు చదివిందని, ఈ మధ్య వాళ్ళ నాన్నగారు చనిపోవడంతో వాళ్ళు తన చిన్నవాన్నగారి ఇల్లు చేరిపోయారని,

తను ఈ నేనే డిగ్రీ తిరుపతిలో చేరిందని!

కాని ఆ అమ్మాయి పేరుఏ అప్పరస పేరో అయివుంటుందని ఊహించాను. తర్వాత తెలిసింది తన పేరు మల్లి' అని నా ఊహలకు అందని ఆ అమ్మాయి పేరు వినగానే అప్పుడనిపించింది, తన పేరు 'మల్లి' అని తెలియచేయడానికేమో తను ఎక్కువగా మల్లెపూలు జడలో పెట్టుకుంటుందని.

తనూ నేనూ రోజూ ఒకే బస్సులో రావడం, పోవడం వలన మా మధ్య చాలా త్వరగా పరిచయం ఏర్పడింది. రోజూ ఇద్దరం కలిసే కాలేజీకివెళ్ళడం తిరిగి కలిసే వస్తూ వుండేవాళ్ళం. మల్లితో క్షణం క్షణం మాట్లాడుతూ వుండాలి అనిపించేది. ఓ రోజు కూడా మల్లిని చూడకుండా వుండలేకపోతున్నాను. అలాగే మల్లి నా కోసం బస్సు స్టేండులో ఎదురు చూస్తూ వుండేది. అలా తను నా కోసమే ఎదురు చూస్తున్నట్టు నన్ను చూడగానే ఎంతో ఆనందంతో వెలిగిపోయే మల్లి కన్నులు నాకు చెప్పేవి. నాపై మల్లి మనస్సులో ఎలాంటి భావన వుందో నాకు తెలియదు. కాని నాలో మల్లిపై అభిమానం ఓ మహా సముద్రం యొక్క లోతులా పెరిగిపోతూ వుంది. రోజులో ఎక్కువ భాగం మల్లి గురించినఆలోచనలతోనే గడిచిపోతూంది.

రోజూ ఇంటి నుండి కాలేజికి తెచ్చుకొనే కారియర్స్ ఒకరికొకరు మార్చుకొని తినేవాళ్ళం. క్లాసులు లేనప్పుడు ఇద్దరం కలిసి సరదాగా తిరుపతిలోని దేవాలయాలకు వెళ్ళేవాళ్ళం.

మొత్తానికి నాకంటే ప్రతి విషయంలో తనే ఎక్కువగా చనువు తీసుకొనేది. అలా మల్లితో మాట్లాడుతున్నప్పుడు ఎక్కడో నా ఊహలకు, ఆశలకు, పునాదులు వేస్తున్నానేమో అనిపించేది.

ఓ రోజు మేము కాలేజికి వెళ్ళాక వర్షం ప్రారంభమయింది. ఎంతకూ తగ్గలేదు. తుఫాను ఇక ఓ వారం రోజులు వుంటుంది అని చెప్పారు. ఎలాగో బస్సు ఎక్కి మా వూరి క్రాసు రోడ్డు వద్ద దిగాం. ఇక అక్కడ నుండి ఓ వంద మీటర్లు పొలాలలో నడిచి వెళ్ళాక వూరు చేరుతాం. వర్షం పడుతూనే వుంది. మేము జోరుగా నడుస్తున్నాం. అలా జోరుగా నడుస్తుంటే మా చెప్పుల నుండి ఎగిరి మట్టి బట్టల పై పడుతూంది. ఇంతలో వర్షం తీవ్రం అయింది. అక్కడకు దగ్గరలో మల్లి వాళ్ళ బావి గట్టుపై కరెంటు మోటారు తడవకుండా వేసివున్న చిన్న గుడిసెలోకి ఇద్దరం పరుగెత్తాం. పలచటి తెరలలా యున్న మల్లి బట్టలు తడవడంతో అర్థనగ్నంగా కనపడుతుంది. అలా తనని చూస్తుంటే నాలోఏవో కోరికలు చెలరేగుతున్నాయి.

మల్లి వంగి తన బట్టలపై పడి వున్న మట్టిని దులుపుకొంటూ వుంది. తనకు తెలియకనే తన పైట జారిపోయింది. అలా మల్లి అందాలను చూస్తుంటే నాలో కోరికల అలజడి పెరిగిపోతూంది.

మరో వైపు ఏదో తెలియని భయంతో శరీరం కంపిస్తూంది. కనీసం నా కన్నులను మూయడానికి కూడా నాకు శక్తిలేదు. నేను ఇలా చూస్తున్నానని తనకు తెలియదు. తను మట్టి దులుపుకొంటూనే వుంది. ఉన్నట్లుండి నా వైపు చూసింది. నేను 'శిల'లా చలనం లేకపోవడానికి కారణం తెలుసుకొని నా వైపు కోపంగా చూస్తూ పైట సర్దుకొంది. తను అలా కోపంగా చూడడంవల్ల నా మొఖంలో భయం, అమాయకత్వం తనకు కనపడ్డాయేమో! తర్వాత నా వైపు అదోలా చూచింది. నాకు ఏదోలా అయిపోయింది.

తన చూపులు నన్ను పిలుస్తున్నట్టు అనిపించగా ఓ అడుగుముల్లి ముందుకు వేసాను. తను నా కౌగిలిలో కలిసిపోయింది. అలా నూతన స్పర్శ ద్వారా కౌగిలిలోని వెచ్చదనాన్ని పంచుకొంటూ ప్రేమ లోకాన విహరిస్తున్న మాకు ఎవ్వరో వస్తున్నట్టు పాడి దగ్గు వినపడగా ఆ మధుర ప్రేమ లోకం నుండి ఈ లోకానికి వచ్చేలోగా మా ఎదుట మల్లి వాళ్ళ చిన్నవాన్నగారు ప్రత్యక్షమయి వున్నారు.

క్షణం ముందు వున్న ఆనందం ఎలా మాయమయిందో తెలియదుగాని ఏదో క్రూర మృగాన్ని చూసినట్లు నాలో భయం ఉగ్ర నరసింహస్వామిలా మా వైపు క్రూరంగా చూస్తున్న అతని చూపులు చూసి మల్లి అయితే గడగడ వణికిపోతూ ఏడుస్తోంది. ఎలాగో ఓలా అక్కడ నుండి బయటపడి వెరో వైపు వెళ్ళి ఇండ్లు చేరిపోయాం.

ఇక అంతే!మల్లి వాళ్ళు మా వాళ్ళతో మాట్లాడటం---అన్నీ వేగంగా జరిగిపోయి మా పెండ్లి నిశ్చయించారు. కాని మంచి ముహూర్తాలు లేవని ఓ ఆరు నెలల తర్వాత పెండ్లి నిశ్చయించారు. ఆ ఆరు నెలల కాలంలో నేను వర్ణించలేని విరహాన్ని మొదటి

Telex: 031-77145 ALFA IN
Grams: SOUTH GUEST
Fax: 011-5751308

5722210(6 Lines), 5739508 & 5722213, 5726725, 5720075

హోటల్ సదరన్

(సదరన్ ట్రావెల్స్‌వారి అనుబంధ సంస్థ)

అధునాతన సౌకర్యములతో తెలుగువారిచే ప్రప్రథమముగా నడపబడుచున్న భోజన ఫంహారశాల మరియు విశ్రాంతి గృహమైన హోటల్ సదరన్‌లో మీరు ఢిల్లీలో వున్నప్పుడు బసచేయవచ్చును.
65 Rooms With Attached Bath & Dormitory Halls For Groups, Colour T.V. & Lift, Fax, Telex, STD, ISD Phones

TARIFF
Single Room Rs.150 Double Room Rs.220

యాత్రలు: మా అనుబంధ - సదరన్ ట్రావెల్స్ - వారు మా స్వంత డీలక్స్ వీడియో బస్సులో ఢిల్లీనగరం, తాజ్‌మహల్, మథుర, బృందావన్, బదరీనాథ్, కేదార్‌నాథ్, హరిద్వార్, సిమ్లా, జైపూర్, అలహాబాద్, వారణాసి, గయ, అయోధ్య మొదలగు స్థలములకు ఎర్లీత సమయములో ఢిల్లీ నుండి యాత్రలు నడుపుచున్నారు.
Our own Super Delux Video Buses & Tourist Cars are available on Contract for Groups. Our Receipts are approved for LFC/ Running LTC Tours in
Collaboration with India Tourism Dev. Corporation (Govt. of India undertaking)

వివరములకు:హోటల్‌సదరన్/సదరన్ ట్రావెల్స్
18/2,ఆర్యసమాజ్ రోడ్, కరోల్‌బాగ్,న్యూఢిల్లీ-100 005

బ్రాంచీలు: 1. హోటల్ అయోధ్యా బిల్డింగ్, లక్డీకాపూల్, హైదరాబాద్ - 500 004. (ఫోన్: 223658, 227233) 2. హోటల్ పారా బిల్డింగ్ (మద్రాసు సెంట్రల్ స్టేషనుకు ఎదురుగా), మద్రాసు - 600 003. (ఫోన్: 585253, 564864) 3. హోటల్ రాజ్‌కమల్ కాంప్లెక్స్, శివానంద స్టోర్స్ దగ్గర, కుమారపార్కు తూర్పు, బెంగుళూరు-1 (ఫోన్: 267040/262633)

సారిగా చవిచూసాను. పెండ్లి విశ్వ యమయిన మొదలు మళ్లి కాలేజికి రావడం మానేసింది.

నన్ను చూడకుండా తను ఎలా వుండగల్గుతుందో గాని నేను మళ్లిని చూడకుండా వుండలేక పోతున్నాను. రాత్రిళ్ళు నిద్ర రాక మేడపై పడుకొని ఆకాశంలో చుక్కలు లెక్కపెడుతూ గడిపేవాణ్ణి! పగలు తన ఫోటో చూస్తూ, ఎలాగో ఆరు నెలలు విరహం అనుభవించాక మా పెండ్లి ఎంతో వైభవంగా జరిగిపోయింది.

ఆ ఇంట్లో గదిలో వరకు పెద్ద పట్టె మంచం ఆక్రమించి వుంది. మంచంపై మెత్తటి పాన్పు. ఆ రూమ్‌లో అణువు, అణువు నా మళ్లిని గుర్తు చేయడానికి మల్లెపూలతో అలంకరణలు, మంచి సువాసనలు, మనస్సులోని చెప్పలేని కోరికలను రెట్టింపు చేస్తున్నాయి.

ఇక ఎవరి కోసమయితే ఎదురు చూస్తున్నానో ఆ నా అప్సరస గదిలోకి రావే వచ్చింది. ప్రత్యేక అలంకరణలతో గదిలోకి వచ్చిన మళ్లిని చూస్తుంటే

ఆ బ్రహ్మ తనే స్వయంగా అమర శిల్పి జక్కన్నతో దగ్గరుండి ఈ అందాల బొమ్మ మళ్లిని చెక్కించి నా కోసమే పుట్టించాడా అనిపిస్తుంది. అలా మొదటి రేయి ప్రేమలోమూడు ర్యాని ఆస్వాదించాను. ●

మనుగడ

ధరలు మృత్యువు అధరాలు
అయిన ఈ రోజుల్లో
దినాలు సుఖ సంతోషాలకు పెడుతున్న తద్దినాలు
దైవందిన బాధలు కన్న కవలలు
మనిషి-మనుగడ!
ముత్యం సముద్రం అడుగున శ్వేతబిందువు
అట్టడుగు మనిషి జీవన సంగ్రామ సముద్ర గర్భంలో స్వేద బిందువు
కలకు వాస్తవానికి మధ్య
మనుగడ అనే సముద్రం వుండనే వుంది
భగ్న హృదయపు విగ్రహారాధన చేసే మనిషి
గ్రీష్మంలో కాకి
శ్లేష్మంలో ఈగ
బాధను చూడకు తేనెటీగ తేనెను చూచినట్లు
చూడు గద్ద దృష్టి వల్లకాటిను గురి చూచినట్లు—
రక్తంతో దాహం తీర్చుకునే మృగాల
రక్తంతో స్నానం చెయ్
లేకపోతే సూర్యకిరణాలు
నీ ఒంటి మీద వ్రణాలవుతాయ్

—సాత్యకి

చిరువామా
పోలి చిన్ని
నెం: 11, మురుగేశన్ వీధి
శెనాయ్ నగర్,
మద్రాసు—30

Heros' BS-27 TEL